రాష్ట్ర స్థాయి పోటీలకు విద్యార్థుల ఎంపిక

ముజాహిద్‌పూర్ మోడల్ స్కూల్‌లో రాష్ట్ర స్థాయి వాలీబాల్ పోటీలకు ఎంపికైన విద్యార్థులతో అధ్యాపకులు

కులకచర్ల, అక్టోబర్ 26: మండల పరిధిలోని ముజాహిద్‌పూర్ మోడల్ స్కూల్ విద్యార్థులు రాష్ట్ర స్థాయి వాలీబాల్ క్రీడలకు ఎంపికయ్యారు. శనివారం వికారాబాద్‌లో నిర్వహించిన అండర్-14 వాలీబాల్ క్రీడల్లో బృహదీశ్వర్, అభిరామ్ ప్రతిభ కనబర్చడంతో రాష్ట్ర స్థాయి క్రీడలకు ఎంపిక చేశారు. ఈ సందర్భంగా ఆ విద్యార్థులను మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ జ్యోతి, పీడీ కృష్ణారెడ్డి, అధ్యాపకులు ప్రత్యేకంగా అభినందించారు.

సాల్వీడ్‌లో...

కులకచర్ల మండల పరిధిలోని సాల్వీడ్ పాఠశాలకు చెందిన విద్యార్థులు రాష్ట్ర స్థాయి వాలీబాల్ క్రీడలకు ఎంపికయ్యారు. అండర్ 14 విభాగంలో సాల్వీడ్ ఉన్నత పాఠశాలకు చెందిన ఐశ్వర్య, అండర్ 17 విభాగంలో చందన ఎంపికయ్యారు. వారిని పాఠశాల ఉపాధ్యాయులు అభినందించారు.

అంతారంలో కొనసాగుతున్న బొడ్రాయి ప్రతిష్ఠాపన

బొడ్రాయి ప్రతిష్ఠాపన కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు

కులకచర్ల, అక్టోబర్ 26: మండల పరిధిలోని అంతారంలో గ్రామ పెద్దల ఆధ్వర్యంలో బొడ్రాయి ప్రతిష్ఠాపన కార్యక్రమం భక్తిశ్రద్ధలతో నిర్వహిస్తున్నారు. గ్రామానికి చెందిన ఆడపడుచులు ప్రతి రోజూ బొడ్రాళ్లకు నీళ్లు పోస్తూ ప్రత్యేక పూజలు చేస్తున్నారు. కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు కరణం ప్రహ్లాద్‌రావు, జిల్లా కార్యవర్గ సభ్యుడు మహిపాల్, మండల అధ్యక్షుడు సూర్యకాంత్, నాయకులు సురేందర్‌గౌడ్, ఆంజనేయులు, పీఏసీఎస్ చైర్మన్ మొగులయ్య, డీసీసీ ఉపాధ్యక్షుడు భీంరెడ్డి, బ్లాక్-2 అధ్యక్షుడు భరత్‌కుమార్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు బీఎస్ ఆంజనేయులు, ప్రధాన కార్యదర్శి గోపాల్‌నాయక్, నాయకులు కుమ్మరి స్వామి, మాజీ ఎంపీపీ అంజిలయ్యగౌడ్ పాల్గొన్నారు.

గ్రామాల్లో బీజేపీ సభ్యత్వ నమోదు

సభ్యత్వ నమోదులో మల్లేశం యాదవ్ తదితరులు

మర్పల్లి, అక్టోబర్ 26: మండల పరిధిలోని పలు గ్రామాల్లో బీజేపీ సభ్యత్వ నమోదు చేపట్టినట్లు ఆ పార్టీ జిల్లా కార్యదర్శి మల్లేశం యాదవ్ తెలిపారు. శనివారం మండలంలోని బుచన్‌పల్లి, దామస్తాపూర్ తదితర గ్రామాల్లో సభ్యత్వ నమోదు నిర్వహించారు. కార్యక్రమంలో బీజేపీ మండలాధ్యక్షుడు రామేశ్వర్ రెడ్డి, మధుకర్, సుభాశ్, శ్రీకాంత్, శ్రీనివాస్ రెడ్డి, అన్నపూర్ణ, గణేశ్, సంగమేశ్ తదితరులు పాల్గొన్నారు.

అర్హులకు పట్టా పాసు పుస్తకాలు

- వికారాబాద్ ఆర్డీవో వాసుచంద్ర
- మందిపల్‌లో అసైన్డ్ పట్టాదారులతో సమావేశం

మందిపల్‌లో రైతులతో మాట్లాడుతున్న ఆర్డీవో వాసుచంద్ర

కులకచర్ల, అక్టోబర్ 26: అర్హులైన రైతులకు పట్టాలుంటే వారికి పాసు పుస్తకాలు లే కుంటే వెంటనే అందించేందుకు చర్యలు తీసుకొంటామని వికారాబాద్ ఆర్డీవో వాసుచంద్ర అన్నారు. శనివారం చౌడాపూర్ మండల పరిధిలోని మందిపల్ గ్రామంలో తహసీల్దార్ ప్రభు ఆధ్వర్యంలో అసైన్డ్ పట్టాదారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అసైన్‌మెంట్ భూమికి సంబంధించి పట్టాలు ఉండి వారికి పట్టాదారు పాసు పుస్తకం లేనిపక్షంలో భూమి కాస్తులో ఉన్న వారికి ప్రభుత్వం ద్వారా పట్టాదారు పాసుపుస్తకాలు అందించేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. ఈ విషయంలో రైతులు ఐక్యంగా ఉండి భూములపై హక్కులను పొందాలని తెలిపారు. ఈ సందర్భంగా ఆర్డీవో పలువురి రైతుల అభిప్రాయాలను సేకరించారు. సర్వే నంబర్ 208లో ఉన్న భూసమస్యలను త్వరలో పరిష్కరిస్తామని తెలిపారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ చౌడాపూర్ మండల అధ్యక్షుడు ఎల్పటి అశోక్‌కుమార్, పీఏసీఎస్ వైస్ చైర్మన్ నాగరాజు, మాజీ జడ్పీటీసీ రాందాస్‌నాయక్, మందిపల్ యువ నాయకులు మఠం రాజశేఖర్, నాయకులు వెంకట్, రైతులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు అందజేత

చౌడాపూర్ మండలం మందిపల్ గ్రామానికి చెందిన శ్రీనివాస్‌కు సీఎం రిలీఫ్ ఫండ్ కింద మంజూరైన రూ.9వేల చెక్కును ఆర్డీవో వాసుచంద్ర అందజేశారు. కార్యక్రమంలో అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

మాల మహానాడు నియోజకవర్గ కమిటీ ఏర్పాటు

నూతన కమిటీ సభ్యులను సన్మానిస్తున్న జిల్లా నాయకులు

పరిగి, అక్టోబర్ 26: మాల మహానాడు పరిగి నియోజక వర్గ నూతన కమిటీని శనివారం ఎన్నుకొన్నారు. అధ్యక్షుడిగా గడిసింగాపూర్ నర్సింహులు, ప్రధాన కార్యదర్శిగా కె.శివశంకర్, ఉపాధ్యక్షుడిగా ఎన్.లక్ష్మణ్, అధికార ప్రతినిధిగా జాఫర్‌పల్లి యాదయ్య, కోశాధికారిగా సి.అంజయ్య, ప్రధాన సలహాదారులుగా ఎం.కృష్ణయ్య, కృష్ణయ్య, టి.వెంకటయ్య, సోషల్ మీడియా ఇన్‌చార్జిగా సాయికుమార్, పరిగి పట్టణ అధ్యక్షుడిగా బేగరి రాజేందర్, ప్రధాన కార్యదర్శిగా కంకంటి నందు, సలహాదారులుగా బేగరి పవన్‌కుమార్, బి.అనిల్‌కుమార్ ఎన్నికయ్యారు. నూతనంగా ఎన్నికైన వారిని సన్మానించారు. కార్యక్రమంలో మాల మహానాడు జిల్లా అధ్యక్షుడు వెంకటేశ్, ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్, ఉపాధ్యక్షులు రాజశేఖర్, రాజు, కోశాధికారి రత్నం, అధికార ప్రతినిధి రాములు తదితరులు పాల్గొన్నారు.

గ్రామీణ మహిళలు ఆర్థికంగా ఎదగాలి

సమావేశంలో పాల్గొన్న మహిళా సంఘాల సభ్యులు

దౌల్తాబాద్, అక్టోబర్ 26: గ్రామీణ మహిళలు ఆర్థికంగా ఎదగాలని ఏపీఎం సాయన్న అన్నారు. శనివారం దౌల్తాబాద్ మహిళా సమాఖ్య కార్యాలయంలో మండల సర్వ సభ్య సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళా సంఘాల సభ్యులకు పొదుపునకు సంబంధించి పలు అంశాలపై అవగాహన కల్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. మహిళా సంఘాల సభ్యులు బ్యాంకు ద్వారా తీసుకొన్న రుణాలతో ఉపాధి అవకాశాలు కల్పించుకొని ఆర్థికంగా ఎదగాలని సూచించారు. కార్యక్రమంలో సీసీలు రామకృష్ణ, హరినారాయణ, బాల్‌రాజ్, మహిళా సంఘం కార్యదర్శులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

వక్ఫ్‌బోర్డు భూములు కబ్జా చేస్తే చర్యలు

పరిగి, అక్టోబర్ 26: వక్ఫ్ బోర్డు భూములు కబ్జా చేస్తే చర్యలు తీసుకొంటామని వక్ఫ్ బోర్డు ఇన్‌స్పెక్టర్ సాజిద్ హెచ్చరించారు. శనివారం పరిగి మండలం సుల్తాన్‌పూర్ గ్రామం పరిధిలోని వక్ఫ్‌బోర్డుకు సంబంధించిన భూములు కబ్జాకు గురవుతున్నాయని ఫిర్యాదు అందింది. దీంతో ఆయన గ్రామాన్ని సందర్శించి ఈద్గాకు వెళ్లే రహదారి, శ్మశానవాటిర స్థలంలో అక్రమ కట్టడాలను పరిశీలించారు. వక్ఫ్‌బోర్డు భూములు రిజిస్ట్రేషన్ చేసుకున్న వారిపై చర్యలు తీసుకొంటామన్నారు. వక్ఫ్‌బోర్డు భూములు కాపాడేందుకు అవసరమైన చర్యలు తీసుకొంటామన్నారు. ఈ సందర్భంగా వక్ఫ్‌బోర్డు భూముల కబ్జాపై పలువురు వివరించారు. నివేదికను కలెక్టర్‌కు అందజేస్తామని ఆయన చెప్పారు.

వక్ఫ్‌బోర్డు భూమిలో అక్రమ కట్టడాలను పరిశీలిస్తున్న ఇన్‌స్పెక్టర్ సాజిద్

పరిగిలో నిర్వహించిన ర్యాలీలో పాల్గొన్న విద్యార్థులు

ఫీజు రీయింబర్స్‌మెంట్ విడుదల చేయాలి

- ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో భారీ ర్యాలీ
- తహసీల్దార్ కార్యాలయం ముట్టడి

పరిగి, అక్టోబర్ 26: ఇంటర్మీడియెట్, డిగ్రీ విద్యార్థులకు వెంటనే ఫీజు రీయింబర్స్‌మెంట్, పెండింగ్ స్కాలర్‌షిప్‌లు విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ శనివారం పరిగిలో ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో విద్యార్థులు భారీ ర్యాలీ నిర్వహించారు. కొడంగల్ క్రాస్ రోడ్డు నుంచి ర్యాలీ ప్రారంభించి తహసీల్దార్ కార్యాలయాన్ని ముట్టడించారు. అనంతరం తహసీల్దార్ ఆనంద్‌రావుకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు అనిల్ మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చే ముందు విద్యార్థులకు ఫీజు రీయింబర్స్‌మెంట్ పెండింగ్ లేకుండా ప్రతినెలా అందజేస్తామని హామీ ఇచ్చిందన్నారు. పది నెలలైనా విడుదల చేయలేదని విమర్శించారు. పెరిగిన ధరలకు అనుగుణంగా స్కాలర్‌షిప్‌లు పెంచి విద్యార్థులకు అందజేయాలని, లేనిపక్షంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడుతామని హెచ్చరించారు. కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ డివిజన్ కమిటీ సభ్యులు వెంకటరమణ, నరేశ్, వివిధ కళాశాలల విద్యార్థులు పాల్గొన్నారు.

అనుమతి లేని దవాఖానలపై కేసులు

క్లినిక్‌లో పరిశీలిస్తున్న టీఎంసీ ఉపాధ్యక్షుడు శ్రీనివాస్ తదితరులు

పరిగి, అక్టోబర్ 26: అర్హత లేకుండా, ఎలాంటి అనుమతి లేకుండా నిర్వహిస్తున్న క్లినిక్‌లపై క్రిమినల్ కేసులు నమోదు చేయిస్తామని టీఎంసీ ఉపాధ్యక్షుడు డాక్టర్ శ్రీనివాస్ పేర్కొన్నారు. శనివారం పరిగి పట్టణంలోని యాసిన్, గ్లోబల్, హనుమాన్, రాఘవేంద్ర, పల్లవి తదితర క్లినిక్‌ల్లో ఎంసీఐ డాక్టర్ల బృందం సభ్యులు తనిఖీలు నిర్వహించారు. ఎలాంటి అర్హత, అనుమతి లేకుండా బెడ్స్ వేసి పేషెంట్లకు చికిత్స చేస్తున్నారని వారు గుర్తించారు. క్లినిక్‌ల్లో అశాస్త్రీయంగా స్టెరాయిడ్స్, యాంటిబయాటిక్స్ వాడుతున్నట్లు గుర్తించామన్నారు. నకిలీ వైద్యులపై ఎన్ఎంసీ చట్టం 34, 35 ప్రకారం క్రిమినల్ కేసులు నమోదు చేయిస్తామని ఆయన స్పష్టం చేశారు. వీరికి ఏడాది జైలుతోపాటు జరిమానా విధించేలా చర్యలు తీసుకుంటామన్నారు. అర్హత లేకుండా ఆర్ఎంపీలు, పీఎంపీలు అశాస్త్రీయంగా వైద్యం చేస్తున్నారని, ఈ క్లినిక్‌లు సీజ్ చేయాల్సిందిగా జిల్లా వైద్యాధికారికి నివేదిస్తామని వారు పేర్కొన్నారు. కార్యక్రమంలో టీఎంసీ సభ్యులు డాక్టర్ సాయి విజయ్, అరుంధతి, సత్యప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

బహిరంగ ప్రకటన

నమస్త ప్రజానీకానికి తెలియజేయునది ఏమనగా మా క్లయింట్ M/s శ్రీరాం ఫైనాన్స్ లిమిటెడ్ నారాయణపేట బ్రాంచ్ వారు Lakshmaiah Goud Edigi S/o Bichaiah Goud, age 45 years, Occ: Business, R/o H.No.1-81, Appaipalle Village, Kodangal Mandal, Vikarabad Dist. **Applicant / Borrower / Prop. Holders** గారికి ఇచ్చు వ్యాపార లోన్ వ్యవహారాలలో తమ సొంత ఆస్థిని తనఖా పెట్టుటకు అంగీకరించినారు. కావున ఇట్టి ఆస్థిపై ఎవరికైనా ఆక్షేపణలు మరియు క్లెయిములు ఉన్న యెడల ఈ తేది నుండి 3 రోజులలో మా ఆఫీస్‌లో గాని లేదా మా క్లయింట్ ఆఫీస్‌లో గాని సంప్రదించగలరు.

SCHEDULE OF THE PROPERTY

The Residential open plot bearing No.76, admeasuring 220.00Sq, Yrds out of Sy.No.298/1/, 299/A, 299 situated at Surana New City Colony, Maturu Gram Shivar, Doulthabad Mandal, Vikarabad Dist., which is bounded as under : **East:** Plot No.75, **West:** Plot No.77, **North:** Kodangal to Yadgir 100' Road, **South:** Plot No.74.

MALLIKARJUN B.A, LL.B.,
Advocate, 1-6-41/12, Satya Sai Colony,
Narayanpet. Cell: 9440393742

చెట్ల పొదల్లో మృతదేహం

పరిగి, అక్టోబర్ 26: పరిగి పట్టణంలోని భవాని హోటల్ వెనకాల చెట్ల పొదల మధ్య ఓ మృతదేహం లభ్యమైంది. ఈ మృతదేహం పరిగి మండలం ఎర్రగడ్డపల్లి గ్రామానికి చెందిన బి.అనంతయ్య(60)గా స్థానికులు గుర్తించారు. మృతదేహంపై ఎలాంటి గాయాలు లేవని పోలీసులు పేర్కొన్నారు. దీంతో అతడు ఆ పొదల్లోకి ఎందుకెళ్లాడు, ఎలా చనిపోయాడన్నది పోలీసుల విచారణలో తేలనున్నది.

షార్ట్ సర్క్యూట్‌తో బైక్ దగ్ధం

పరిగి, అక్టోబర్ 26: షార్ట్ సర్క్యూట్‌తో బైక్ దగ్ధమైన ఘటన మండల పరిధిలోని లక్ష్మీదేవిపల్లి స్టేజీ సమీపంలో జరిగింది. మండల పరిధిలోని సయ్యద్‌పల్లికి చెందిన నర్సింహులు బైక్‌పై శనివారం సాయంత్రం స్వగ్రామానికి వెళ్తుండగా సుగుణ ఫ్యాక్టరీ వద్ద షార్ట్ సర్క్యూట్‌తో మంటలు చెలరేగి వాహనం పూర్తిగా దగ్ధమైంది.

నేడు వివేకానంద విగ్రహ ఆవిష్కరణ

పూడూరు, అక్టోబర్ 26: మండల పరిధిలోని కంకల్ గ్రామంలో ఆదివారం ఉదయం 11 గంటలకు స్వామి వివేకానంద విగ్రహాన్ని ప్రారంభిస్తున్నట్లు వీరభద్ర స్వామి యూత్ అధ్యక్షుడు రఘుపంతులు, జనరల్ సెక్రటరీ సంతోష్ కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా గోరేటి వెంకన్నతో పాటు పలు రాజకీయ పార్టీల నేతలు, మేధావులు, ఉద్యోగ సంఘాలు, యువజన సంఘాల నాయకులు హాజరు కానున్నట్లు పేర్కొన్నారు. అన్ని వర్గాల ప్రజలు అధిక సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

WANTED

★హైదరాబాద్ & తెలంగాణ జిల్లాల్లోని ప్రముఖ టెలికాం టవర్ కంపెనీలో పనిచేయడానికి డిప్లొమా/ITI చదివిన ఎలక్ట్రీషియన్లు కావలెను. ఫోన్: 9177333093.
NT-98842

★**Supervisors, Sales Exicutives,** Team Leaders, Dealers for a Car & Bike Polish Company. Free Room & Cooking facility. Ph: 8019399008.
NT-339365-All

గమనిక: క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న, లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్/డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

మార్కెట్ కమిటీ చైర్మన్‌గా ఆంజనేయులు

కులకచర్ల పీఏసీఎస్‌లో ఆంజనేయులును సన్మానిస్తున్న నాయకులు

కులకచర్ల, అక్టోబర్ 26: కులకచర్ల మార్కెట్ కమిటీ చైర్మన్‌గా కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు బీఎస్ ఆంజనేయులు ఎంపికయ్యారు. ఈ సందర్భంగా శనివారం పార్టీకి చెందిన బండవెల్కిచర్ల నాయకులతో పాటు మండల నాయకులు వేర్వేరుగా ఆంజనేయులును సన్మానించారు. కార్యక్రమాల్లో పార్టీ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ గోవర్ధన్‌రెడ్డి, బండవెల్కిచర్ల గ్రామ నాయకులు మైపాల్‌రెడ్డి, గ్రామ అధ్యక్షుడు పిల్లి నారాయణ, యూత్ అధ్యక్షుడు ప్రభాకర్, ఎల్లప్ప, చెన్నప్ప, నర్సింహులు, బిచ్చన్న, చిన్నారెడ్డి, రాములు, హన్మంతు, నర్సింహారెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ మొగులయ్య, సీఈవో బక్కారెడ్డి పాల్గొన్నారు.

మాదాసి కుర్వలకు ఎస్సీ సర్టిఫికెట్లు జారీ చేయొద్దు

తహసీల్దార్ కిషన్‌కు వినతిపత్రం అందజేస్తున్న దళిత సంఘాల నాయకులు

పెద్దేముల్, అక్టోబర్ 26: మాదాసి, మాదాసి కుర్వలకు తహసీల్దార్ కార్యాలయం నుంచి ఎస్సీ సర్టిఫికెట్లు జారీ చేయొద్దని ఎమ్మార్పీఎస్, దళిత సంఘాల నాయకులు కోరారు. ఈ మేరకు శనివారం తహసీల్దార్ కిషన్‌కు వినతిపత్రం అందజేశారు. అనంతరం పలువురు నాయకులు మాట్లాడుతూ.. మండల పరిధిలో మాదాసి, మాదాసి కుర్వలకు చెందిన వారు ఎస్సీ సర్టిఫికెట్లు జారీ చేయాలని తహసీల్దార్‌కు దరఖాస్తు చేసుకొన్నారని తెలిపారు. మండలంలోని గ్రామాల్లో ఆ కులానికి చెందిన వారు ఎవరూ లేరని, ఇప్పటివరకు ఎవరికీ ఎస్సీ సర్టిఫికెట్లు జారీ కాలేదని తెలిపారు. ఇందుకు సంబంధించి ప్రభుత్వం నుంచి ఎలాంటి ఆదేశాలు లేవని తెలిపారు. ప్రభుత్వ ఆదేశాలకు వ్యతిరేకంగా ఎస్సీ సర్టిఫికెట్లు జారీ చేస్తే ఆందోళన చేపడుతామని హెచ్చరించారు. వినతిపత్రం ఇచ్చిన వారిలో దళిత సంఘాల నాయకులు మల్లికార్జున్, కిరణ్‌కుమార్, అనంతయ్య, పెంటప్ప, వెంకటయ్య, అశోక్, గోపాల్, బాలప్ప, అంతప్ప, రత్నం, రాములు తదితరులు ఉన్నారు.

ప్రమాదకరంగా విద్యుత్ తీగలు

ప్రమాదకరంగా వేలాడుతున్న విద్యుత్ తీగలు

పెద్దేముల్, అక్టోబర్ 26: పెద్దేముల్ మేజర్ గ్రామ పంచాయతీ పరిధిలోని బోయిని గల్లీలో విద్యుత్ తీగలు ప్రమాదకరంగా ఉన్నాయి. విద్యుత్ తీగలు చేతికి అందే ఎత్తులో ఉండడంతో పాటు వేలాడుతున్నాయి. ఎప్పుడు ఏ ప్రమాదం జరుగుతుందోనని స్థానికులు భయాందోళన చెందుతున్నారు. ఈ విషయమై పలుమార్లు సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లినా ఎవరూ పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా స్పందించి చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

వాటర్‌మెన్స్ బాధ్యతగా పని చేయాలి

సురక్షిత నీటిపై శిక్షణ ఇస్తున్న అధికారులు

తాండూరు రూరల్, అక్టోబర్ 26: గ్రామాల్లో వాటర్‌మెన్స్ బాధ్యతగా పని చేయాలని ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ సాయిప్రణీత్ అన్నారు. శనివారం ఎంపీడీవో కార్యాలయంలో వాటర్‌మెన్స్‌కు శిక్షణ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గ్రామాల్లో వాటర్ పైపులు లీకేజీలు లేకుండా చూసుకోవాలన్నారు. పైపులైన్ లీకేజీలతో మురుగు నీరు పైపులైన్లలో చేరి అతిసార, కలరా తదితర వ్యాధులు వచ్చే అవకాశాలు ఉంటాయని తెలిపారు. ముందు జాగ్రత్త చర్యలు తీసుకొంటే వాటిని అరికట్టవచ్చన్నారు. అలాగే ఇండ్లల్లో నీటి నిల్వలు ఉండకుండా చూసుకోవాలని తెలిపారు. నీటిలో పురుగులు వచ్చే అవకాశం ఉందన్నారు. కార్యక్రమంలో ఎంపీవో ఆనంద్‌రావు తదితరులు ఉన్నారు.

విద్యుత్ సమస్యలపై అవగాహన అవసరం

పూడూరు, అక్టోబర్ 26: గ్రామ పంచాయతీల్లో పని చేసే మంచి నీటి సహాయకులకు విద్యుత్ సమస్యలపై అవగాహన ఉండాలని మిషన్ భగీరథ డీఈఈ సుబ్రహ్మణ్యం తెలిపారు. శనివారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో మంచినీటి సహాయకులకు పలు అంశాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రభుత్వం మంచి నీటి సహాయకులకు శిక్షణ శిబిరం నిర్వహించి చిన్న చిన్న సమస్యలను స్థానికంగానే పరిష్కరించుకొనేలా అవగాహన కల్పిస్తున్నదన్నారు. కార్యక్రమంలో ఏఈ విపుల్, ఎంపీవో సుందర్, టీవోటీ ఫయాజ్, మంచి నీటి సహాయకులు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు చట్టాలపై అవగాహన ఉండాలి

విద్యార్థులకు ఆయుధాలపై అవగాహన కల్పిస్తున్న ఎస్సై గిరి

పెద్దేముల్, అక్టోబర్ 27: పాఠశాల విద్యార్థులకు పోలీసుల పనితీరు, చట్టాలు తదితర అంశాలపై అవగాహన ఉండాలని ఎస్సై గిరి అన్నారు. పోలీస్ సంస్మరణ వారోత్సవాల్లో భాగంగా శనివారం స్థానిక పీఎస్ ఆవరణలో ఓపెన్ హౌస్ నిర్వహించారు. జడ్పీ బాలుర ఉన్నత పాఠశాల విద్యార్థులకు ఆయుధాలు, పోలీసుల విధులు, కోర్టులు, చట్టాలు తదితర అంశాలతో పాటు సీసీ కెమెరాల వినియోగంపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఏఎస్సై బక్కన్న, కానిస్టేబుళ్లు మురళీ, సంతోష్, జగన్, పాఠశాల విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

ప్రమాదాల నివారణకు ప్రత్యేక చర్యలు

పెద్దేముల్ పోలీసు స్టేషన్ పరిధిలో ప్రమాదాల నివారణకు ప్రత్యేక చర్యలు చేపడుతున్నామని పెద్దేముల్ ఎస్సై గిరి అన్నారు. శనివారం మండల కేంద్రంలో కొనసాగుతున్న స్వామి వివేకానంద పాఠశాల యాజమాన్యం సభ్యులు ప్రమాదాల నివారణ కోసం రెండు బారికేడ్లను అందజేశారు. ఈ సందర్భంగా ఎస్సై పాఠశాల యాజమాన్యానికి కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో స్వామి వివేకానంద పాఠశాల యాజమాన్యం సభ్యులు కరుణాకర్ రెడ్డి, రోహిత్, పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

మృతుడి కుటుంబానికి ఆర్థికసాయం

మృతుడి కుటుంబానికి ఆర్థికసాయం అందజేస్తున్న వడ్ల నందు ఫౌండేషన్ సభ్యులు

ధారూరు, అక్టోబర్ 26: మండల పరిధిలోని కొండాపూర్ గ్రామానికి చెందిన పిచ్చకుంట్ల బాలయ్య అనారోగ్యంతో మృతి చెందాడు. విషయం తెలుసుకొన్న వడ్ల నందు ఫౌండేషన్ ఆధ్వర్యంలో మాజీ సర్పంచ్ పరమేశ్ కుటుంబ సభ్యులకు రూ.5వేలు అందజేశారు. కార్యక్రమంలో నాయకులు వడ్ల బందెయ్య, తెలుగు లక్ష్యయ్య, వడ్డె యాదయ్య, ఆకుల లక్ష్మారెడ్డి, చాకలి నరేశ్, జోగు లాలయ్య, వడ్ల సంగయ్య, ఆశయ్య తదితరులు ఉన్నారు.

బహిరంగ ప్రకటన

తేది: 25-10-2024

సాధారణ ప్రజలకు ఇందుమూలముగా తెలియజేయునది ఏమనగా నా క్లయింట్ దిగువ తెలిపిన షెడ్యూల్ ఆస్తిని వాటి యజమాని ఎదుల ఆంజనేయులు తండ్రి ఎదుల బచ్చన్న, వృత్తి: వ్యవసాయం, నివాసం: 1-51, ఇప్పయిపల్లి గ్రామం, కుల్కచర్ల మండలం, వికారాబాద్ జిల్లా నుండి విలువైన అమ్మక ప్రతిఫలానికి కొనుగోలు చేస్తున్నారు. నా క్లయింటు పై సదరు యజమానితో ఒప్పందం కుదుర్చుకొనుట ద్వారా అమ్మక ప్రతిఫలంలో భాగంగా తగినంత మొత్తాన్ని ఇప్పటికే చెల్లించినారు. స్వల్పకాలంలోనే మిగిలిన అమ్మక ప్రతిఫలం చెల్లించి అమ్మక వ్యవహారాన్ని పూర్తి చేయాలని నా క్లయింట్ ఉద్దేశిస్తున్నారు. ఎవరికైనా పై వ్యవహారంపట్ల ఏవైనా అభ్యంతరాలు లేదా షెడ్యూలు ఆస్తులపై ఏవైనా మూడవ పార్టీ క్లెయిమ్‌లు ఉన్నట్లయితే ఈ నోటీసు ప్రచురణ తేదీ నుండి (7) రోజులలోగా సంబంధిత డాక్యుమెంట్లతో నన్ను సంప్రదించవలెను. ఈ నోటీసు తరువాత కూడా ఎట్టి అభ్యంతరాలు, మూడవ పార్టీ క్లెయిమ్‌లు అందనట్లయితే షెడ్యూలు ఆస్తిపై మూడవ పార్టీ క్లెయిమ్‌లు లేవని మరియు ఎవరి నుండి ఎట్టి అభ్యంతరాలు లేవని భావిస్తూ అమ్మక వ్యవహారం పూర్తి చేయుటకు నా క్లయింటు ముందుకు సాగుతారు. **ఆస్తుల షెడ్యూలు:** గుండాల్ గ్రామం, దోమ మండలం, వికారాబాద్ జిల్లా వద్ద గల **సర్వే నం., విస్తీర్ణం:** 48/ఆ-ఎ.0-22 గుంటలు,48/ఇ1/2-ఎ.0-02 గుంటలు, 48/ఈ-ఎ.0-17గుంటలు,48/ఉ-ఎ0-16 గుంటలు, 48/రు-ఎ.0-16 గుంటలు, 48/రూ1- ఎ.0-11 గుంటలు, 48/రూ3-ఎ.0-11 గుంటలు, 48/రూ 4/2-ఎ.0-01 గుంటలు, 48/రూ.5-ఎ.0-11 గుంటలు, 48/రూ6-ఎ.0-11 గుంటలు, 49/రు/1/1/2-ఎ.0-02 గుంటలు. **మొత్తం:ఎ.3-00 గుంటలు. సరిహద్దులు:** ఉత్తరం:దాదాపూర్ నుండి కోస్గి రోడ్డు, దక్షిణం:కే. వెంకటయ్య భూమి, తూర్పు: కె. రాజు భూమి, పడమర: ఇ. మల్లయ్య భూమి.

సం/- మహ్మద్ ముక్తార్ షరీఫ్, అడ్వకేట్
చేవెళ్ల గ్రామం, మండలం, రంగారెడ్డి జిల్లా
సెల్ నం. 9866297860, 9494297860

మాక్సిమస్ ఎఆర్‌సి లిమిటెడ్

కార్పొరేట్ ఆఫీస్: నెం.302బి, బైస్ సద్భురు ఇమేజ్‌స్ క్యాపిటల్ పార్క్, ఇమేజ్ గార్డెన్స్ రోడ్, బిఐపి హిల్స్, మాధాపూర్, హైదరాబాద్, తెలంగాణ-500081
టెలి: 040-49951666, ఇ-మెయిల్: co@maximusarc.com

స్థిరాస్తుల అమ్మకం కొరకు విక్రయ ప్రకటన

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 8(6) ప్రొవిజనులతో కలిపి చదువుతూ, సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002 ప్రకారం స్థిరాస్తుల అమ్మకానికి ఇ-వేలం అమ్మకం ప్రకటన.

సాధారణ ప్రజలు మరియు ప్రత్యేకించి రుణగ్రహీత(లు) మరియు గ్యారంటార్